నేడు 'జాతీయ ఉపాధి హామీ'పై ప్రజావేదిక

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మున్ని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 1.4.2023 నుంచి 31.3.2024 వరకు ఉపాధి హామీ పనులపై గ్రామాల్లో ఈ నెల 15 నుంచి 20 వరకు గ్రామసభలు నిర్వహించి పూర్తి వివరాలు సేకరించినట్లు సామాజిక బృందం తెలిపింది. సేకరించిన ఆ విషయాలను శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావేదికలో పూర్తి వివరాలు సమావేశంలో వివరిస్తారని తెలిపారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

నేడు శంషాబాద్ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : నేడు శంషాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు తయారు చేసిన ఫుడ్ ఫెస్టివల్ 2025 నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హిమ బింధు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాలపై అవగాహన కల్పింస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు నిత్య జీవితంలో భోజనాలు తయారు చేసే తీరుపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటల సయయంలో కళాశాల అవరణలో ఏర్పాటు చేసే ఫుడ్ ఫెస్టివల్‌కు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని వివరించారు.

వాంబే క్వార్టర్స్ కూల్చి.. అక్రమ నిర్మాణాలు

బంజారాహిల్స్,ఫిబ్రవరి 20: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్ బస్తీలో పేదల కోసం గతంలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన వాంబే గృహాలను అక్రమంగా కొనుగోలు చేయడంతో పాటు భారీ భవనాలను నిర్మించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పీఎస్ డివిజన్ అధ్యక్షుడు బొప్పారపు వేణుకుమార్ గురువారం జీహెచ్‌ఎంసీ సర్కిల్-18 డీఎంసీ ప్రశాంతికి ఫిర్యాదు చేశారు. సుమారు 20ఏళ్ల క్రితం పేదల కోసం నిర్మించిన వాంబే గృహాల్లో 4 ప్లాట్లను కొనుగోలు చేసిన వెంకట్‌రెడ్డి అనే బీజేపీ నాయకుడు వాటిని కూల్చివేసి జీహెచ్‌ఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా జీ ప్లస్ - 5 నిర్మిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని డీఎంసీ ప్రశాంతి తెలిపారు.

రాజేంద్రనగర్‌ను గులాబీ కోటగా తీర్చిదిద్దాలి

- నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా విష్ణువర్ధన్‌రెడ్డి
- కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి సబితారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి

నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కె.విష్ణువర్ధన్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి, పార్టీ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి తదితరులు

మణికొండ, ఫిబ్రవరి 20 : రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని గులాబీ కోటగా మార్చి తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీని తీర్చిదిద్దాలని రాష్ట్ర మాజీ మంత్రి సబితారెడ్డి అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఆమె ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు. నూతన అధ్యక్షుడిగా మంచిరేవుల గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి తమ నియామక పత్రాన్ని వందలాది మంది కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రి సబితారెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డిలతో కలిసి అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణగా మార్చేందుకు దశాబ్దకాలం పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంతగానో కృషిచేశారన్నారు. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందన్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పార్టీ అభ్యున్నతి కోసం శక్తివంచనలేకుండా ప్రతి కార్యకర్త గులాబీ పార్టీని పటిష్ట పర్చాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సముచితమైన స్థానాన్ని కల్పిస్తామన్నారు. రాజేంద్రనగర్‌లో మరోసారి గులాబీ జెండాను ఎగురవేసి తిరుగులేని శక్తిగా మార్చాలన్నారు.

ఉప ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు... సిద్ధంగా ఉండాలి

త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలెప్పుడైనా రావచ్చని నాయకులు, కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి సూచించారు. ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. అబద్దాలతో గద్దెనెక్కి మ్యానిఫెస్టోలో పెట్టిన ఒక్క పథకాన్ని అమలు చేయకుండా మోసపూరిత మాటలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేశారన్నారు. రాజేంద్రనగర్‌లో మరోసారి గులాబీ జెండాను ఎగురవేసేందుకు సంసిద్ధంగా ఉండాలని నాయకులను కోరారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి శక్తివంచనలేకుండా కృషి

కె.విష్ణువర్ధన్‌రెడ్డి,నార్సింగి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు

ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ శక్తివంచన లేకుండా కృషిచేస్తానని నార్సింగి మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడు కె.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. నాపై సంపూర్ణమైన విశ్వాసంతో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితారెడ్డి, రాజేంద్రనగర్ నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డిలు అధ్యక్ష పదవిని కట్టబెట్టారన్నారు. వారి ఆదేశానుసారంగా పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీలో అన్నివర్గాల ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పరి ముత్యాలు, మాజీ వార్డు సభ్యులు పొన్న ప్రభాకర్,నాయకులు మల్లేష్, స్వామి, వినోద్, రాజశేఖర్,నర్సింహ, మహేష్, యాదగిరి, శ్రీకాంత్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రజిత్ గుప్తా సేవలు మరువలేనివి

హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఇంద్రజిత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పార్టీ నాయకులు

హిమాయత్‌నగర్,ఫిబ్రవరి 20: నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పార్టీకి, సమాజానికి సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ ఇంద్రజిత్ గుప్తా అందించిన సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇంద్రజిత్ గుప్తా 24వ వర్ధంతి సందర్భంగా గురువారం హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబశిరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఘనతను పార్లమెంట్ లో , వివిధ రంగాల్లో ఇంద్రజిత్ గుప్తా గొప్పగా చాటి చెప్పారని గుర్తు చేశారు. ఆయనకు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు గోవిందరావు, శ్రీరాములు, దశరథ, అంజయ్య, హరీశ్, శివ, వినోద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం

హిమాయత్‌నగర్‌లోని ఎస్.ఎన్.రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఈ టీ. నరసింహ

హిమాయత్ నగర్, ఫిబ్రవరి 20: దేశంలో లౌకిక వ్యవస్థను నాశనం చేస్తూ మతోన్మాద రాజకీయాలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ.టీ నరసింహ, నగర కార్యదర్శి ఎస్. ఛాయాదేవి విమర్శించారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్ లో సీపీఐ నగర కౌన్సిల్ సమావేశం జరిగిం ది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. మతోన్మాదం, కులవివక్ష, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర నేత చందునాయక్, నగర సహాయ కార్యదర్శి బి. స్టాలిన్,నేతలు ఎన్. శ్రీకాంత్, ఎండీ. ఉమరాఖాన్, పి. వెంకటయ్య, శ్రీనివాస్, బి.కిషన్, మామిడిచెట్ల వెంకటయ్య, ఆరుట్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఎర్రగడ్డ లో అనుమతి లేని భవనం కూల్చివేత

జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేసిన ఇల్లు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 20: శుభమా అంటూ ఇంటి నిర్మాణం చేసుకుని.. జీహెచ్‌ఎంసీ అనుమతిని మర్చిపోతున్నారు. ఫలితంగా లక్షలు వెచ్చించి నిర్మించిన ఇండ్లను కండ్ల ముందే కూల్చిపోతున్నారు. యూసుఫ్ గూడా సర్కిల్ ఎర్రగడ్డ డివిజన్లో 2 ఫ్లోర్ లకు అనుమతి తీసుకున్న భవన యజమాని ఎలాంటి అనుమతి లేకుండా మరో 3 ఫ్లోర్ల తో పాటు అదనంగా పెంట్ హౌస్ కూడా నిర్మించాడు. సుల్తాన్ నగర్ వికాస్ పురి కాలనీ లో 8-3-167/1/1 ఇంటి నెంబరుపై టౌన్ ప్లానింగ్ పర్మిషన్‌తో జీ - 2 భవన నిర్మాణాన్ని చేపట్టారు. అదే భవనంపై మరో 3 అంతస్తులను నిర్మించాలనుకున్న భవన యజమాని జీ హెచ్‌ఎంసీ అనుమతిని విస్మరించాడు. అక్రమంగా నిర్మించిన 3 అంతస్తులను జీహెచ్‌ఎంసీ -19 వ సర్కిల్ డీసీ జాకియా సుల్తానా ఆదేశాలతో గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నరేష్, న్యాక్ ఏ ఈ లు మౌనిక, స్పందన, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

జూబ్లీహిల్స్: వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి కోరారు. రహ్మత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లో తాగునీటి ఎద్దడి నివారణకు గురువారం జలమండలి జీఎం ఎస్. హరిశంకర్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా చేయాలని కోరారు. ఎక్కువ బస్తీలు ఉన్న రహ్మత్ నగర్ లో నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. జీఎం హరిశంకర్ మాట్లడుతూ.. వేసవిలో నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 21 వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు.

ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్మెంట్-ఈవినింగ్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 27వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 300 అపరాధ రుసుముతో వచ్చేనెల 3వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

సొంత నిధులతో..దిమ్మెలు ఏర్పాటు

వెంకటేశ్వరకాలనీలో నిర్మించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలను ప్రారంభిస్తున్న దృశ్యం

మణికొండ, ఫిబ్రవరి 20 : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శక్తివంచనలేకుండా కృషి చేస్తామని మణికొండ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధన్‌రాజ్‌లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ, బాపు హిల్స్, వైఎస్ఆర్ సెక్రటేరియట్ హిల్స్‌లో డీటీఆర్(ట్రాన్స్‌ఫార్మర్) స్థాపన కోసం దిమ్మెలను సొంత ఖర్చులతో గురువారం నిర్మించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సంబంధిత శాఖ అధికారులు చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు ఆరీఫ్, అశ్వక్, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అమెరికా అబ్బాయి.. ఇక్కడి అమ్మాయి..ఒక్కటైన వేళా..!

ఉద్యోగం నిమిత్తం అమెరికాలో స్థిరపడ్డ ఇక్కడి అమ్మాయి శాంతి సఫల.. అమెరికా అబ్బాయి మెక్ గ్రాత్ నికోలస్ ట్రాయ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన శానం జోజప్ప, సుమలత దంపతుల కుమార్తె శాంతి సఫల టెక్సాస్‌లో ఉద్యోగం చేస్తున్న క్రమంలో మెక్ గ్రాత్ డెన్నిస్ విలియం, ఫెర్లాన్ చెరిల్ ఆన్‌ల కుమారుడు నికోలస్ ట్రాయ్‌లు ప్రేమించుకోవడంతో ఈ జంట బుధవారం రాత్రి నగరంలోని వెంగళరావు నగర్ డివిజన్ మధురానగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో పెళ్లి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అక్కడ అబ్బాయి.. ఇక్కడి అమ్మాయి రిసెప్షన్‌కు రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. - జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 20

వడ్డెరల సమస్యలను పరిష్కరించాలి


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20: వడ్డెరలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వడ్డెర సంఘం నాయకులు కోరారు. గురువారం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపిటి జైపాల్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వడ్డెరలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చూపాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు జరిపేట సత్యనారాయణ రాజు, తెలంగాణ గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తిరి అంతయ్య, వడ్డెర సంఘం ముఖ్య సలహాదారుడు కృష్ణయ్య, మల్లెపు లక్ష్మీనారాయణ, సంపంగి రమేష్ సతీష్ గణేష్ శివరాత్రి అంజయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు


నార్సింగి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు మున్సిపాలిటీ కార్యాలయంలో తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి ఆయన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రెడ్డి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ కె.నరేష్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ నాగేంద్రబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. - మణికొండ

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ ఆడియాలజీ, ఎమ్మెస్సీ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ కోర్సుల మొదటి మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

గుట్టుచప్పుడుగా అభివృద్ధి పనులు ప్రారంభం

- మొదలైన అధికారుల ఇష్టారాజ్యం
- ప్రజల నుంచి అనేక విమర్శలు

బండ్లగూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ, ఫిబ్రవరి 20 : ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుండగా అధికారులు మాత్రం అవేమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అధికారికంగా చేపట్టే కార్యాక్రమాలను గోప్యంగా ఉంచుతూ అధికారులు పజాప్రతినిధులతో కలిసి అభివృద్ధి పనులను గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభోత్సవాలు చేపడుతున్నారు.దీంతో స్థానిక ప్రజల నుంచి అనేక విమర్శలకు దారి తీస్తుంది.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం నాలుగు కోట్ల 23లక్షలతో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అధికారులతో కలిసి ప్రారంభించారు.ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన నాటి నుంచి అంతా తామై వ్యవహరిస్తుండంతో పలు విమర్శలు ఎదురవుతున్నాయి.

చెరువులను ఆక్రమిస్తే..కఠిన చర్యలు

ఆకమణకు గురైన మాధవోని కుంటను పరిశీలించిన హుడ్రా, ఇరిగేషన్ అధికారులు

మాధవోనికుంట చెరువు కబ్జాపై స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తున్న హైడ్రా సీఐ తిరుమలేష్‌గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : శంషాబాద్ మున్సిపాలిటీలోని గొల్లపల్లి రెవెన్యూ పరిధిలో మాధవోనికుంట ఆక్రమణకు గురవుతున్నట్లు స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం హైడ్రా సీఐ తిరుమలేష్‌గౌడ్, ఇరిగేషన్ ఏఈ మౌనికలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు ప్రహరీగోడకు ఆనుకొని ఉన్న మాధవోనికుంట(చెరువు)ను ఇటీవల కొందరు ఆక్రమిస్తున్నట్లు ఫిర్యదుతో పరిశీలించడం జరిగిందన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలోని గొల్లపల్లి రెవెన్యూలో సర్వే నంబర్ 185లో 16.22 ఎకరాల భూమిలో ఉన్న మాధవోనికుంటలో కొంతభాగం ఎయిర్‌పోర్టు రన్‌వేతో పాటు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టారు. కుంట కొంతమేర ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోంది. ఇరిగేషన్ మ్యాప్‌తో పాటు ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో చెరువును గుర్తిస్తామని వివరించారు. చెరువును ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, ఫిబ్రవరి 20: నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్టు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం వివిధ విభాగాల అధికారులతో కలిసి సనత్ నగర్ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ముందుగా బల్కంపేట ఫతేనగర్ ఫ్లైఓవర్ మార్గంలోని శ్మశానవాటిక సమీపంలో డీసీఎం వాహనాల పార్కింగ్‌సమస్యను ట్రాఫిక్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే తలసాని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రద్దీ విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా డీసీఎం వాహనాల పార్టీలను వాహనాలు యజమానులే క్రమబద్ధీకరించుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్ అవాంతరాలు తలెత్తకుండా సహకరించాలని సూచించారు. అనంతరం సనత్‌నగర్ ఎస్ఆర్టీ క్వాటర్స్‌లోని భగత్‌సింగ్ పార్క్ సమీపంలో రూ.20 లక్షల వ్యయంతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తలసాని స్థానిక కార్పొరేటర్ పనులను లక్ష్మిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భగత్ సింగ్ పార్క్ చుట్టుపక్కల ప్రాంతాల్లో మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజీ సమస్యలు కూడా తలెత్తుతున్నాయన స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అక్కడే ఉన్న జలమండలి జయం హరిశంకర్‌కు వివరించారు. స్థానికులు కోరుతున్నట్టుగా ముందు మంచినీటి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఆ తర్వాతే రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. 2014లో తాను సనత్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాతే ఇక్కడి సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైందని, నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు ఎక్కడా నిధుల లోటు లేకుండా చూశామన్నారు.

దూరవిద్య డిగ్రీ కోర్సుల ఫలితాల రీవాల్యుయేషన్

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ) ద్వారా అందించే అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీబీఏ కోర్సుల సప్లమెంటరీ పరీక్ష ఫలితాల రివాల్యుయేషన్కు ఒక్కో పేపర్కు రూ.500 చొప్పున చెల్లించి ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రం నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 23వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

బండ్లగూడ మాజీ సర్పంచ్ అంతయ్య గౌడ్ మృతి

బండ్లగూడ, ఫిబ్రవరి 20: గండిపేట మండలం పరిధిలోని బండ్లగూడ జాగీర్ తొలి మాజీ సర్పంచ్ బుర్ర అంతయ్య గౌడ్ (95) మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆయన అంతిమయాత్రలో పాల్గొని బండ్లగూడ జాగీర్ గ్రామానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

వైద్య విద్య బోధనలో ఆధునిక పద్ధతులు అవలంబించాలి

బన్సీలాల్ పేట్ ఫిబ్రవరి 20: వైద్య విద్య బోధనలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని, అందుకోసం అధ్యాపకులు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర అన్నారు. గురువారం గాంధీ మెడికల్ కళాశాలలోని రీజనల్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె, గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారితో కలిసి ప్రారంభించారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు తెలంగాణలోని 60 మెడికల్ కళాశాలలను మూడు రిజన్లుగా విభజించారని, గాంధీ మెడికల్ కళాశాల కూడా ముందు నుండే రీజనల్ కేంద్రంగా ఉన్నదని, తమ పరిధిలో ఉన్న 26 వైద్య కళాశాలకు చెందిన ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులతో తాము ఈ శిక్షణ ఏర్పాటు చేశామని తెలిపారు.
వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు కేవలం మార్కులు మాత్రమే ప్రామాణికం కాకుండా వారి కమ్యూనికేషన్స్ కూడా మెరుగుపరచడానికి నూతన బోధన పద్ధతులు ఎంత ఉపయోగపడతాయి అని ఆమె చెప్పారు. ఈ అంశంపై మూడు రోజులపాటు శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION :: AT HYDERABAD
F.A No. 478 of 2024

Between:
AWARE College of Nursing ...Appellant / Complainant
And
Mr. Y.Kiran Kumar, Proprietor, KR JOHNSON LIFT & SERVICES ...Respondent / Opp. Party
To
Mr. Y. Kiran Kumar, Proprietor, KR JOHNSON LIFT & SERVICES, Flat No. G2, Nandi Towers, Old Sri Balaji Hospital Building, Sriram Nagar Colony, Road No. 2, Manikonda, Ranga Reddy District, Hyderabad-500 089 (Respondent).

Take notice that in FA No. 478 of 2024 on the file of the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad stands posted to 10-03-2025 for your appearance. You are requested to enter appearance either in person or through an advocate at 10.30 A.M. on 10-03-2025 before Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Eruvaka Bhavan, Khairatabad, Hyderabad, failing which take notice that the Hon'ble Commission may dispose of the Appeal without any further notice to you.

(BY THE ORDERS OF THE HON'BLE STATE COMMISSION)
V.GOURI SANKARA RAO, Advocate
Counsel for Petitioner
Villa No. 4, Panchavati, H.No. 8-2-293/15/B/4, Road No. 14, Bajara Hills, Hyderabad-500 034,
Mobile: 9440960339.
Hyderabad, Date: 20-02-2025.